

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు

- గిడుగు వెంకట రామమూర్తి

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 52 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (25-7-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


### వినతి పత్రం ఇస్తామంటే

## అరెస్టు చేస్తారా?

### నాదెండ్ల మనోహర్



**మంగళగిరి, (జనస్వరం) :** రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన వైసీపీ అధికారంలోకి వచ్చాక నయవంచనకు పాల్పడితే – నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న జనసేన నాయకులు, జనసైనికులను గృహ నిర్బంధాల్లో ఉంచడం అప్రజాస్వామికం. జిల్లా ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజీల్లో జిల్లా ఉపాధి అధికారికి వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని పోలీసుల ద్వారా అడ్డుకొంటున్నారు. నిన్న రాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జనసేన నాయకులు, శ్రేణులకు పోలీసులు నోటీసులు ఇచ్చి వినతి పత్రాలు ఇచ్చేందుకు వెళ్లకూడదంటూ ఆంక్షలు విధించారు. అర్థరాత్రి ఇళ్లకు వెళ్ళి నోటీసు లు ఇచ్చి, గృహ నిర్భందాలు చేయడం, కొన్నిచోట్ల పోలీస్ స్టేషన్లకు తరలించడం చేశారు. ప్రజాస్వామ్యంలో వినతి పత్రాలు ఇవ్వడం పౌరులకు, వారి పక్షాన నిలిచేవారికి ఉన్న హక్కు. దీన్ని అడ్డుకోవడం కచ్చితంగా నియంతృత్వ పోకడే అవుతుంది. 30 లక్షల మంది నిరుద్యోగ యువత కోసం, పాలకులు ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ ఎంప్లాయ్మెంట్


మిగతా 2లో...

## రైతులను ప్రభుత్వం ఏడిపిస్తుంది

**- ధాన్యం సొమ్ములు చెల్లించడంలో ప్రభుత్వం విఫలం**

**- వెంటనే బకాయిలు చెలించాలి**

**- జనసేనాని పవన్ కల్యాణ్**



**మంగళగిరి, (జనస్వరం) :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా తిప్పించుకొన్న దళారులు గురించి విన్నాం... చదివాం... ఇప్పుడు దళారులను మించిపోయి రైతులను రోడ్డు మీదకు తెచ్చిన ప్రభుత్వాన్ని చూస్తున్నామని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. రబీ సీజన్లో పండించిన ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించి నెలలు గడుస్తున్నా డబ్బులు చెల్లించకుండా ఆ కష్ట జీవులతో కనీళ్లు పెట్టిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం.రూ.3 వేల కోట్లకు పైగా వరి పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడింది. ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి నిరుద్యోగులను ఎలా మోసపుచ్చారో... అదే విధంగా రైతన్నలను కూడా నమ్మించి మోసం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లో రైతు ఖాతాకు డబ్బు జమ చేస్తామని చెప్పారు. పాలనలోకి వచ్చిన తొలినాటి నుంచి నేటి వరకూ వైసీపీ ప్రభుత్వం రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వడంలో విఫలమవుతూనే ఉంది. రోజులు కాదు వారాలు, నెలలు గడుస్తున్నా రైతుకు మాత్రం డబ్బు అందటం లేదు. రబీ సీజన్లో కొన్న ధాన్యానికి సంబంధించి ఉభయ గోదావరి జిల్లాల్లోనే రూ.1800 కోట్లు వరకూ రైతులకు బకాయిలు ఉన్నాయి. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను, లెక్కలను ప్రభుత్వ వెబ్ సైట్ నుంచి ఎందుకు తొలగించారో రైతులకు సమాధానం చెప్పాలి. కొనుగోలు, బకాయిల విషయంలో ప్రభుత్వం గోప్యత ఎందుకు పాటిస్తోంది? తమ కష్టార్జితం కోసం అడిగిన

మిగతా 2లో...


జనసేనలోకి భారీ చేరికలు 2లో..

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిని పూర్తిగా విస్మరించింది 2లో..

వైసీపీ, టీడీపీ దొందూ దొందే 5లో..


## భద్రత పేరుతో... రోడ్డున పడేశారు...



**తాడేపల్లి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ భద్రతా కారణంగా వారి నివాసానికి దగ్గర ప్రాంతంలో ఉంటున్న వందకు పైగా కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా, వేరే ప్రాంతంలో వసతి సదుపాయాలు కల్పించకుండా, అన్యాయంగా ఇళ్లను కూలగొట్టేందుకు

మిగతా 2లో...

## వైసీపీ పాలనలో పేదలకు అన్యాయం

### జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి సుమారు 118 వేల మందిని పదవులకు దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం 50 నుంచి వంద నామినేటెడ్ పదవులు ముష్టి వేస్తే బీసీల ఆత్మగౌరవం నిలబడుతుందా అని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ ప్రశ్నించారు. బీసీలను సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కాకుండా అడ్డుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి ముమ్మాటికి బీసీ ద్రోహి అన్నారు. ఆదివారం కొత్తపేటలోని జనసేన పార్టీ కార్యాలయములో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మిగతా 2లో...

## అరెస్టులు పిరికిపంద చర్య



**తాడేపల్లి, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ద్వారా నిరుద్యోగ యువతను వంచించిడంతో... వారికి బాసటగా నిలవాలని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జనసేన నేతలు, శ్రేణులు చేపట్టిన కార్యక్రమం విజయవంతమైంది. అన్ని జిల్లా కేంద్రాల్లో పార్టీ అగ్ర నేతలు, కార్యకర్తలు నిరసనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అడుగుడుగునా పోలీసులు అరెస్టులు, నిర్బంధాలతో అడ్డుకొనే ప్రయత్నం చేసినప్పటికీ... ఆ అడ్డంకులను దాటుకుని పలుజిల్లాల్లో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ అధికారులకు

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## రైతులను ప్రభుత్వం ఏడిపిస్తుంది

రైతులను అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలు దూషించి, బెదిరించడం దుర్మార్గం. నెలాఖరులోగా రైతుల బకాయిలు చెల్లించని పక్షంలో రైతులకు జనసేన పార్టీ అండగా నిలిచి పోరాడుతుంది. ఇంతకు ముందూ రైతుల కోసం కాకినాడలో 'రైతు సౌభాగ్య దీక్ష' చేపడితేనే ప్రభుత్వం దిగి వచ్చి రైతులకు సొమ్ములు జమ చేసింది. రబీ డబ్బులు వస్తేనే ఈ సీజన్లో పంటకు పెట్టుబడి ఉంటుంది. రబీ డబ్బులు రాక, రుణాలు అందకపోతే వ్యవసాయ పనులు ఎలా మొదలుపెడతారు. పంట నష్ట పరిహారం కూడా సక్రమంగా చెల్లించరు. ఇలాంటి పరిస్థితులలోనే కోనసీమలోని గ్రామాల్లో రైతులు ఇక పంట వేయబోమని క్రాప్ హాలిడే ప్రకటించారు. ఇందుకు ప్రభుత్వ వైఖరే కారణం. జొన్న, మొక్క జొన్న కొనుగోలు విషయంలోనూ రైతులను పార్టీలవారీ విడదీయడం దురదృష్టకరం. అధికార పార్టీకి మద్దతుగా ఉన్నవారి నుంచే పంటను కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలను అందించడంలోనూ పార్టీ లెక్కలే చూస్తున్నారు. పండించే పంటకీ, తినే తిండికీ పార్టీ రంగులు పులమడం దిగజారుడుతనమే. మిర్చి రైతులకు అవసరమైన విత్తనాలు అందకపోవడంతో మార్కెట్లోకి నకిలీ విత్తనాలు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నకిలీ విత్తనాలు, పురుగుల మందుల వ్యాపారులపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తోంది? విత్తనాల సరఫరా నుంచి పంట కొనుగోలు వరకూ, పంట నష్టపరిహారం, బీమా చెల్లింపుల్లో ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తోంది. జనసేన పార్టీ ఎప్పుడూ రైతుల పక్షాన ఉంటుంది. వారి కోసం పోరాడుతుంది.

## వినతి పత్రం ఇస్తామంటే అరెస్టు చేస్తారా?

ఎక్స్ఛేంజీలకు వెళ్ళి వినతి పత్రాలు ఇస్తామంటే అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నాం. వైసీపీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నమ్మి మోసపోయిన నిరుద్యోగులకు జనసేన బాసటగా నిలిచి శాంతియుతంగా వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమానికి పిలుపు ఇస్తే ముఖ్యమంత్రి ఇబ్బందిపడుతున్నారు. ఆయన చేసిన వాగ్దానాన్ని గుర్తుచేసి అమలు చేయమంటే ఇబ్బంది కలుగుతోందా? వైసీపీ నాయకులు భారీ సభలు నిర్వహించి, ఊరేగింపులు చేసి, సన్మాన కార్యక్రమాలు చేసుకొంటే లేని ఇబ్బంది యువత కోసం జనసేన శాంతియుతంగా చేపడితే వచ్చిందా? జనసేన కార్యక్రమాలకు ఇచ్చే నోటీసులు, వర్తించే నిబంధనలు అధికార పార్టీ హంగామాలకు, కార్యక్రమాలకు ఎందుకు వర్తించవు? ప్రభుత్వం ఎంతగా కట్టడి చేసి అణచాలని చూసినా జనసేన నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకూ అండగా నిలుస్తుంది.

## అరెస్టులు పిరికిపంద చర్య

వినతిపత్రాలు అందజేశారు. నిరసనలకు అనుమతులు లేవంటూ సోమవారం అర్ధరాత్రి నుంచే జనసేన నాయకులు, కార్యకర్తలకు పోలీసులు నోటీసులుజారీ చేసి, ఎక్కడికక్కడ పికెట్లు ఏర్పాటు చేశారు. పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలను ముందిస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేశారు. అంతే కాకుండా కార్యక్రమానికి వెళ్లే అరెస్టుచేస్తామని, కేసులు పెడతామని హెచ్చరికలు చేసి ఒత్తిడి పెంచారు. పలువురు నాయకులను గృహనిర్బంధం చేయగా, మరి కొందరిని అరెస్టు చేసి దూరప్రాంత పోలీస్ స్టేషన్లకు తరలించారు. ప్రభుత్వం తీవ్ర స్థాయిలో అణచివేయాలని చూసినప్పటికీ. అరెస్టులు, నిర్బంధాల మధ్యే విజయవాడ, శ్రీకాకుళం, విజయనగరం, ఒంగోలు, కర్నూలు, చిత్తూరుల్లో ఉపాధి కల్పన అధికారులకు జనసేన పార్టీ నేతలు వినతి పత్రాలు అందచేశారు. రాష్ట్ర రాజధాని ప్రాంతమైన విజయవాడలో పార్టీ ప్రధాన కార్యదర్శి. విజయ్ కుమార్, విజయవాడ నగర అధ్యక్షుడు, అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామ్, గుంటూరు. జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు కదం తొక్కుతూ ఉపాధి కల్పనా శాఖాధికారులకు వినతులు అందచేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పోలీసులు అడుగడుగునా ఆటంకాలు కలిగించారు. పీఏసీసభ్యులు ముత్తాశశిధర్, పార్టీ నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, పాటంశెట్టి సూర్యచంద్ర, గంటా స్వరూప తదితరులను గృహ నిర్బంధంలో ఉంచారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు తమ్మిరెడ్డి శివశంకర్, బాలట్టి సత్యనారాయణ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. విశాఖనగరంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కోన తాతారావు, డాక్టర్స్ సెల్ ఛైర్మన్ డా.బొడ్డేపల్లి రఘు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ 30 లక్షల మంది నిరుద్యోగ యువత ప్రభుత్వం చెప్పిన 2.5 లక్షల ఉద్యోగాలపై ఆశలు పెంచుకొంటే ఆ హామీని సీఎం జగన్ విస్మరించారని విమర్శించారు.

# భద్రత పేరుతో... రోడ్డున పడేశారు...

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ ప్రభుత్వం సిద్ధపడగా.. ఇదే అంశంపై మాకు అండగా నిలవాలని ఆ ప్రాంతపు వలంటీర్ (శివ శ్రీ) ఆమె ఉద్యోగానికి రాజీనామా చేసి పవన్ కళ్యాణ్ దగ్గర గోడు వినిపించుకుంది. ముఖ్యమంత్రి నివాసానికి భద్రత పేరుతో ఇళ్ల కూల్చివేతలను ప్రశ్నించి, అర్హులకూ పునరావాసం కల్పించకపోవ డాన్ని నిలదీసిన మాజీ వలంటీరు శివశ్రీ ఇంటిని అధికారులు కూల్చి వేశారు. ముందు రోజు తేదీతో నోటీసులు అంటించి.. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే జేసిబిలతో రంగంలోకి దిగారు. కూల్చివేత ఆపాలని శివశ్రీ కుటుంబం ఎంతగా వేడుకొన్నా బలవంతంగా ఇంట్లోని వారి ని, వారి సామాన్లను బయటకు లాగేశారు. తాడేపల్లిలో ముఖ్యమంత్రి నివాసం చుట్టూ ఉన్న నివాసాలను భద్రతా కారణాలతో తొలగిస్తున్న సంగతి తెలిసిందే. 'మా కాలనీని కూల్చేస్తుంటే వలంటీరుగా ఉండి, ఏమీ చేయలేకపోతున్నాను' అని వడియం శివశ్రీ ఇటీవల తన వలంటీరు పదవికి రాజీనామా చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ను కలిసి కాలనీ కష్టాలను వివరించారు. ఆ తర్వాత ఆమెకు కష్టాలు మరింత ఎక్కువయ్యాయి. తాడేపల్లి అమరారెడ్డి కాలనీ వాసులతో గతంలో స్థానిక ఎమ్మెల్యేతోపాటు, అధికార పార్టీ నాయకులు సమావేశం నిర్వహించి అందరికీ ప్రత్యామ్నాయ స్థలాలను ఇస్తాం.. ఇళ్ల నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారులు మాత్రం కేవలం 821 పేర్లు నమోదు చేసుకుని వారిలో 2 మందిని అర్హులుగా గుర్తించారు. మిగతా 44 మందిని వివిధ కారణాలతో అనర్హు లుగా ప్రకటించడాన్ని వలంటీరు శివశ్రీ వ్యతిరేకించారు. అర్హత ఉన్నా ఆమె సొంత అన్నకు కూడా స్థలం రాకపోవడం మరింత కుంగదీయడంతో వలంటీరు ఉద్యోగానికి రాజీనామా చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పవన్కల్యాణ్ను కలిసి అమరారెడ్డి కాలనీ వాసుల సమస్యను వివరించారు. అప్పటినుంచి వేధింపులు మొదలయ్యాయి. గత సోమవారం సాయంత్రం తాడేపల్లి పోలీస్ స్టేషన్కి శివశ్రీని పిలిపించారు. సీఎం ఇల్లు ముట్టడి చేశావంటూ కేసులు పెడతామని బెదిరించి పంపారు. బుధవారం ఉదయం మరోసారి స్టేషన్కు పిలిచి శివశ్రీతోపాటు మరో ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు. కాలనీలో వంగాని శివాజీ అనే వ్యక్తిపై శివశ్రీ దాడిచేసినట్టు కేసు పెట్టారు. అరెస్టు వార్త తెలుసుకొని ప్రతిపక్ష నాయకులు, మహిళా నాయకులు స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళనకు దిగడంతో అరెస్టు చేసినవారిని విడుదల చేశారు. రాత్రి 10 గంటల సమయంలో అధికారులు తిరిగి వచ్చారు. అధికారులే స్వయంగా ట్రాక్టర్ను పిలిపించి ఇంటిలోని సామాన్లు ఎక్కిస్తుండగా శివశ్రీ అడ్డుకొన్నారు. ఇంటి జోలికొస్తే ఆత్మహత్య చేసుకొంటానని ఆమె ఒకదశలో బెదిరించారు. ఇంట్లోని వారిని పోలీసులు లాక్కువస్తుండగా శివశ్రీ తల్లి స్పృహ తప్పారు. పొక్లయినర్కు అడ్డుగా పడుకొన్న శివశ్రీ సోదరుడు వడిగిన నానిని పోలీసులు లాగివేశారు. దీంతో నాని ఇంట్లోకి వెళ్లి ఉరేసుకునే ప్రయత్నం చేయగా శివశ్రీ అడ్డుకొన్నారు. అందరినీ దూరంగా పంపి... అర్ధరాత్రి 11 గంటలకు ఇన్చార్జి కమిషనర్ హేమమాలిని సమక్షంలో శివశ్రీ ఇంటిని అధికారులు కూల్చివేశారు. ఈ సంఘటన జరిగాక జనసేన నాయకులు, జనసైనికులు ఉదయం అక్కడికి చేరుకొని పెద్ద ఎత్తున నిరసన్ తెలిపారు. అలాగే శివశ్రీ గారు ఉండటానికి జనసేన నాయకులు శ్రీ చిల్లపల్లి శ్రీనివాసు అపార్టుమెంట్ లో ఒక ప్లాటును తాత్కాలికంగా ఉండటానికి ఆశ్రయమిచ్చారు.

## వైసీపీ పాలనలో పేదలకు అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ మరోసారి అధికారంలోకి వచ్చేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను వాడుకోవాలని కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. బీసీలతో పల్లకీ మోయించడానికే 50 శాతానికి పైగా నామినేటెడ్ పదవులు ఇచ్చామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందన్నారు. ముఖ్యమైన పోస్టులను ఒకేసామాజిక వర్గానికి కట్టబెట్టి, ఉనికిలో లేని, చెల్లుబాటుకాని పోస్టులు బడుగు, బలహీన వర్గాలకు కేటాయించారన్నారు. వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కాపు విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకోకూడదనే కుట్రతోనే విదేశీ విద్య పథకాన్ని ప్రభుత్వం రద్దు చేయడం వాస్తవం కాదా? అని నిలదీశారు. పెళ్లికి ఆర్థిక అండ లేకుండా చేసి పేద యువతులను బాధపెడుతున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల్లో అన్ని వర్గాలకు, వారి కుల కార్పొరేషన్లతో కలిపి మొత్తం 750 పదవులు ఇస్తే, ఒక సామాజిక వర్గానికి వెయ్యికి పైగా పదవులు ఇచ్చారని ఆయన తెలిపారు. గ్రంథాలయ కార్పొరేషన్కు నియామకాలు చేపట్టవద్దని కోర్టు చెప్పినా గ్రంథాలయ సంస్థలకు ఛైర్మన్లు నియమించారన్నారు. ఆర్టీసీలో రకరకాల రీజియన్లు పెట్టి పదవుల పందేరం చేపట్టారని విమర్శించారు. ప్రభుత్వం తరఫున మాట్లాడాలన్నా ప్రభుత్వ పథకాలు ప్రకటించాలన్నా సజ్జలరామకృష్ణారెడ్డే సోలో పర్ఫార్మెన్స్ చేస్తారని విమర్శించారు. శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణ సజ్జల చేతుల మీదుగానే జరుగుతాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మంత్రులు గుర్తుకు రారని విమర్శించారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, ఆత్మగౌరవం ఒక్క జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమవుతుందన్నారు.

# జనసేనలోకి భారీ చేరికలు

### కండువాలు కప్పి ఆహ్వానించిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు సిటీ 8వ డివిజన్ రేబాల వారి వీధి గ్రంథాలయం వెనుక సీఆర్పీ డొంక ప్రాంతానికి చెందిన యువకులు శేఖర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి 30 మంది యువకులు చేరడం జరిగింది. వారికి జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న తమతో కలిసి ప్రయాణించడానికి శేఖర్, వారి మిత్రబృందం ముందుకు రావడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే ధ్యేయంగా పని చేయాలన్నారు. నెల్లూరు సిటీలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తామన్నారు. మంత్రి పదవి చేపట్టి సొంత నియోజకవర్గమైన నెల్లూరు సిటీని అభివృద్ధి పరచాల్సిన అనిల్ కుమార్ యాదవ్ సొంత సంపాదనపైనే దృష్టి పెట్టినట్లు ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలను, ప్రజా సమస్యల




గురించి మాట్లాడుతున్న వారిని ఎక్కడికక్కడ నిర్బంధిస్తూ, తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయిస్తూ ప్రజా హక్కులను కాలరాస్తూ ఇప్పుడు ప్రజా హక్కంటూ మంత్రి అనిల్ తిరగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వలంటీర్లు ఇంటింటికి వెళ్ళి తీసుకోవాల్సిన అర్జీలను మంత్రి అనిల్ తీసుకుంటూ అసలు ఇతను మంత్రా, వలంటీరా అనే అనుమానాలను కలిగిస్తున్నారన్నారు. వారు ప్రవేశ పెట్టిన వలంటీర్ వ్యవస్థ మీదే వారికి నమ్మకం లేదని ఈ ప్రజా హక్కుని చూస్తుంటే తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ప్రతిపక్ష నేతగా సీఎం జగన్ తమ ప్రభుత్వం వస్తే మన ప్లేట్ మన బిర్యాని అని అన్నారని, దీంతో వైసీపీ కార్యకర్తలందరూ తమ ప్రభుత్వం వస్తే వారి బిర్యానీ వారికొస్తుందని అనుకున్నారని, కానీ నెల్లూరులో మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాత్రం నా ప్లేట్ నా బిర్యాని అంటూ మొత్తం దోపిడీ ఒక్కడిగా చేస్తున్నారని ఆరోపించారు. సర్వేపల్లి కాలువ అంశమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శన అని 30 కోట్ల రూపాయల ఖర్చు కూడా కానటువంటి ఈ రీటైనింగ్ వాల్ కాంట్రాక్టుని 99 కోట్ల 90 లక్షల అంచనాలు వేశారని, 100 కోట్లు దాటితే జ్యుడిషియల్ రివ్యూకి వెళ్ళాలి కనుక ఇక్కడ కూడా అక్రమాలు జరిగాయన్నారు. ఈ అంశాలన్నిటి పై తాము హైకోర్టుకి వెళ్తున్నామని, పేదల ఇళ్ళు ఒక్కటి కూడా కూలకుండా మంత్రి అనిల్ చర్యలను ఖచ్చితంగా అడ్డుకుని తీరుతామన్నారు. తమపై వచ్చిన అవినీతి ఆరోపణలకు మంత్రి అనిల్ కుమార్ అఖిల పక్షం డ్రామాలాడి తనకు కావాల్సిన వారిని పిలిచి టీ బిస్కెట్ల రాజకీయం చేసాడని, అఖిల పక్షం వేయాల్సింది అభివృద్ధికి సంబంధించిన అంశాల చర్చల కోసం కాని అవినీతి ఆరోపణల మీద కాదన్నారు. మంత్రి అనిల్ ఒకవేళ నిజాయితీ పరుడైతే వేయాల్సింది అఖిలపక్షం కాదని తన మీద ఉండే అవినీతి ఆరోపణలపై జుడీషియల్ దర్యాప్తు జరిపించడని హైకోర్టు జడ్జికి లేఖ రాయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, కాకు మురళి రెడ్డి, శ్రీను ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, హేమంత్ రాయల్, వహీద్, బాషా, వెంకటేష్, సిద్ధు, శ్రీనివాస్ రాజా, మొహిద్దీన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిని పూర్తిగా విస్మరించింది

**యువజన విభాగ గునుకుల కిషోర్**




**నెల్లూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నా రెడ్డి పిలుపుతో జనసేన పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ జన విభాగ అధ్యక్షులు గునుకుల కిషోర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువత ఉపాధిని పూర్తిగా విస్మరించిందని, రెండు లక్ష ల 30 వేల ఉద్యోగాలు ప్రకటిస్తానని తెలిపిన వైసీపీ ప్రభుత్వం పదివేల లోపు ఉద్యోగాలు ప్రకటించి యువతను పూర్తిగా మోసం చేసిం దని, దాదాపుగా 30 లక్షల మంది యువకుల ఆశల మీద ప్రభుత్వం నీళ్లు చల్లింది అని, చిన్నాచితకా పని చేసుకునే వారు సైతం తమ బిడ్డలు ప్రభుత్వ ఉద్యోగం పొందాలని ఆశతో తమ సంపాదనలో కొంత పంపించి బిడ్డలను చదివిస్తున్నారనీ, వారి ఆశలను అడియాశలు చేస్తూ దాదాపు మూడు సంవత్సరాల గాను పదివేల ఉద్యోగాలు మాత్రమే ప్రకటించడం దారుణమని తెలియజేశారు. రాష్ట్ర నిరుద్యోగ యువత ఆవేదనతో తమ సమస్యను అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని సంప్రదించి వినిపించటం జరి గింది. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు సంకల్పంతో మొదటి విడతగా విడదలైన జాబ్ క్యాలెండర్ పై నిర సన తెలియజేస్తూ ప్రభుత్వం ఒకసారి పునః పరిశీలన చేసుకుని జాబ్ కాలెండరు తిరిగి విడుదల చేయాలని స్థానిక జిల్లా ఎంప్లాయ్మెం ట్ ఎక్స్చేంజ్ ఆఫీసర్కి రేపు ఉదయం 11 గంటలకి వినతి పత్రం ఇవ్వబోతున్నామని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేసే చర్యలు చేపట్టకపోతే అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జిల్లాలోని నిరుద్యోగ యువతను కలుపు కొని ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని నిరు ద్యోగ యువత 10 నియోజకవర్గాల్లో జనసేన ఇంఛార్జ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొ ని జయప్రదం చేయవలసిందిగా పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా యువజన విభాగ అధ్యక్షులు గునుకుల కిషోర్, సిటీ నాయకులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు రాష్ట్ర నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, కోవూరు నాయకులు భువనగిరి మురళి, కత్తి తిరుమల, దాడీ అజయ్, చెక్కా మనోహర్, బద్దెపూడి సుధీర్, పవన్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

### సొంత సామాజిక వర్గానికి

# నామినేటెడ్ పదవులా..?

**జనసేన నాయకులు మాదాసు నరసింహ**



**కడప, (జనస్వరం) :** నామినేటెడ్ పద వుల పేరుతో వైసీపీ అధినాయ కత్వం సొంత సామాజిక వర్గానికి పదవుల జాతర నిర్వహించిందని, జనసేన చిట్వేలి మండల నాయకులు మాదాసు నరసింహ అన్నారు. ముఖ్యమైనవి, పెద్దవి తమ వారికి ఇచ్చుకుని పనికి మాలిన వాటిని మిగిలిన కులాలకి పంచి అదే మహాద్భాగ్యమన్నట్లుగా హడావుడి చేస్తు న్నారని నరసింహ వ్యాఖ్యానించారు. "ఏపీఐఐసీ, ఆర్టీసి, టీటీడీ చైర్మన్ పదవులకు బడుగు బలహీనవర్గాల వారు పనికి రారా? సొంత సామా జిక వర్గం వారే కావాలా? సొంత వారికి పల్లకిలో ఊరేగిస్తూ అప్రధా న్య పదవులను ఇతరులకు కట్టబెట్టారు. నిధులు లేని కార్పొరేషన్, కుర్చీలేని చైర్మన్ల నియామకంతో సామాజిక న్యాయం జరుగుతుం దా.? గతంలో ప్రకటించిన కార్పొరేషన్ కార్యాలయాలకు ఇంత వరకు అడ్రస్ లేదు. నిధులు, విధులు లేని చైర్మన్ల నియామకంతో వారిని ఉత్సవ విగ్రహ లుగా మిగులుస్తున్నారని విమర్శించారు.

# గిరిజన కాలనీలో పర్యటించిన జనసేన నాయకులు



**కోవూరు, (జనస్వరం) :** కోవూరు నియోజకవర్గం విడవలూరు మండ లం వావిళ్ళ గ్రామంలో గిరిజనకాలనీలో జనసేన నాయకులు పర్య టించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో వీధి దీపాలు సరిగా లేవని దాని వల్ల రాత్రి పూట చీకటి ఉండడం వల్ల విష పురుగులు వస్తున్నా యని, గ్రామ ప్రజలు భయపడుతున్నారని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని రైతులకు ధాన్యం బకాయిలు 3 నెలలు అయినా ఈ ప్రభుత్వం చెల్లించలేదని, దానివల్ల రైతులు అప్పులు పాలయ్యార న్నారు. అదే విధంగా మంచినీటి కుళాయిల సమస్యలు ఉన్నాయని, దళితుల కాలనీలలో ఇళ్ళమీద 11 కేవీ కరెంటు తీగలు పోతున్నా అధికారులు పట్టించుకోలేదని, అలాగే రోడ్డుకి ఇరువైపుల కాలువలు లేవని, దాని ద్వారా మురికి నీరు ఇళ్లలోకి వస్తున్నాయని, తద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూమి పట్టాల సమస్యలపై ఎచ్చర్ల జనసేన నాయకులు పోరాటం



**శ్రీకాకుళం, (జనస్వరం) :** వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2004 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల మండలం భోనోజీ రావు పేట గ్రామంలో పేదలకు పట్టాలు మంజూరు చేశారు. ఇప్పటి వరకు ఆ ఇచ్చిన పట్టాలకి ఏ నాయకులు కూడా వారికి భూమిని చూపించలేదు. వారిలో కొంతమందికి బ్యాంకులో లోన్ ఇప్పించారు. ఇప్పటికి ఆర్‌డిఓ, ఎమ్మార్వో చొరవ తీసుకుని పట్టాలు మంజూరు చేసి వారి భూమిని వారికి తిరిగి ఇస్తామని భరోసా ఇచ్చారు. భానోజీ రావు పేట గ్రామంలో ఎమ్మార్వో సుధా సాగర్, ఆర్ ఐ శ్రీనివాస్ , వీఆర్వో, సర్వేయర్లు హాజరై వారి సమస్యలు తెలుసుకుని సర్వేయర్ వెంటనే నియమించి ఎవరి భూమి వారికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంట సంధ్య గజపతి రావు, వావిలపల్లి విష్ణు మూర్తి, కింతలి ఈశ్వరరావు, సుర చలపతిరావు, పైడి రాజశేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలి

**జనసేన బాడీశ మురళీకృష్ణ**



**జగ్గయ్యపేట, (జనస్వరం) :** వత్సవాయి మండలం కంభంపాడు గ్రామంలో త్వరితగతిన మెడికల్ క్యాంపుని ఏర్పాటు చేయాలని జనసేన బాడీశ మురళీకృష్ణ అన్నారు. అలాగే వాటర్ ట్యాంక్లోని నీటిని శాంపిల్ని సేకరించి తక్షణమే టెస్టింగ్కి పంపించాలని అదే విధంగా గ్రామంలో ఉన్న అన్ని వాటర్ ట్యాంక్లను తక్షణమే శుభ్రపరచాలని జనసేన పార్టీ నియోజ కవర్గ నేత బాడీశ మురళీకృష్ణ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంభంపాడు గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ లోని నీరు తాగి కొందరు గ్రామస్తులకు వాంతులు, విరోచనాలతో ప్రజ లు ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు చొరవ తీసుకొని ట్యాంక్ లోని నీరు శాంపిల్‌ని సేకరించి టెస్టింగ్‌కి పంపించాలని కోరారు. అదేవిధం గా గ్రామంలోని వాటర్ ట్యాంక్లు అన్నింటిని శుభ్రపరచాలని గ్రామంలో త్వరితగతిన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు.

# అరెస్టులు హేయమైన చర్య

**మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్**



**కర్నూలు, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిరుద్యోగులకు బాసటగా అన్ని జిల్లాలోని ఎంప్లాయిమెంట్ అధికారులకు వినతి పత్రం ఇవ్వ దానికి నిర్ణయించడమైనది. కానీ నైతిక విలువలు లేని వైసీపీ ప్రభు త్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని జనసేన నాయకులను ఉదయం నుంచి ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తూ, జనసైనికులను అడ్డుకోవటం జరిగింది. జగన్ రెడ్డి, తాను ముఖ్యమంత్రి అయితే లక్షల్లో ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి నిరుద్యోగుల ఓట్లు దండుకుని ముఖ్యమంత్రి అయిన తర్వాత మాట తప్పారని మాట తప్పని వ్యక్తిని వదిలేసి ప్రశ్నించిన వ్యక్తులను అరెస్టు చేయటం ఏమిటిని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని ఖాకీ స్వామ్యగా మార్చి పరిపాలన కొనసాగించాలని చూస్తున్న వైసీపీ ప్రభు త్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రంలో అరెస్టు చేసిన జనసేన నాయకు లను, కార్యకర్తలలో వెంటనే విడుదల చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షబ్బీర్, వెంకటేష్, రషీద్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మనం అభివృద్ధి వైపు ప్రయాణిస్తున్నామా? తిరోగమనం వైపు వెళ్తున్నమా?

**జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు**

గుంటూరు, (జనస్వరం) : నగరంలో మునిసిపాలిటీ స్థాయి నుంచి నగర పాలక సంస్థగా రూపుదిద్దుకొని మూడో దశాబ్దంలో ఉన్నా కూడా నగరా భివృద్ధిలో మున్సిపాలిటీ స్థాయి దగ్గరే ఆగిపోవటం సిగ్గుచేటని, గుం టూరు నగరం అభివృద్ధి వైపు పయనిస్తుందో? తిరోగమనంగా ప్రయాణి స్తుందో అర్థం కావటం లేదని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు. గత రాత్రి కురిసిన వర్షానికి గుంటూరు నగరం అతలాకుతలం అయిపోయిందని, గంట పాటు పడ్డ వర్షానికే గుంటూరు మహానగరం నీటమునిగింది అంటే నగ రంలోని రోడ్లు, సైడ్ కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ ఎంత దుస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆదివారం వర్షానికి నీట మునిగిన ప్రాంతా లను గాదె వెంకటేశ్వరరావు పరిశీలించారు. ప్రధానంగా 17 వ వార్డు లోని దర్గామాన్యం ప్రాంతంలో పర్యటించిన గాదె వెంకటేశ్వరరావు అక్కడి పరిస్థితిని చూసి చలించిపోయారు. అక్కడి రోడ్లు మొత్తం మురు గుతో నిండిపోయి ఉంది. తీవ్రస్థాయిలో దుర్గంధం వ్యాపించడంతో అక్క డ ప్రజలు పడుతున్న నరకయాతన వర్ణనాతీతంగా ఉందని అక్కడి దుస్థితిని అక్కడి నుంచే కమీషనర్ అనురాధ దృష్టికి తీసుకువెళ్లారు. అసలే కరోనా మూడో వేవ్ ప్రమాదం పొంచి ఉంది, దానికి తోడు



సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న పరిస్థితుల్లో యుద్ధప్రాతిపదికన ఇక్కడి సమస్యల్ని పరిష్కరించాలని కమీషనర్ అనురాధని గాదె వెంకటే శ్వరరావు కోరారు. ప్రజల ఎదురుకొంటున్న సమస్యలపై జనసేన నిత్యం పోరాడుతుందని, ప్రజలకు అండగా ఉంటామని గాదె వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయనతో పాటు జనసేన పార్టీ అర్బన్ జిల్లా నాయకులు ఆళ్ళ హరి, కొప్పుల కిరణ్, మిద్దె నాగరాజు, శిఖ బాలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు అండగా నిలబడతాం
- జనసేన నాయకులు యుగంధర్ పొన్న



చిత్తూరు, (జనస్వరం) : గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నిరుద్యోగులకు అండగా చేపట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవడం అప్రజాస్వామ్యం అని నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ యుగంధర్ పొన్న ఆగ్రహం వ్యక్తం చేసారు. పవన్ కళ్యాణ్ పిలుపుతో వినతి పత్రం అందజేయడానికి బయలుదేరుతున్న ఆరు మండలాల అధ్యక్షులను, నియోజకవర్గం సమన్వయకర్తలను, గౌరవ అధ్యక్షులను, కార్యవర్గ సభ్యులను హౌస్ అరెస్టు చేసి, స్టేషన్‌కి తరలించడం అన్యాయమని ఎద్దేవా చేసారు. అరెస్టులతో జనసేన ఉద్యమాన్ని ఆపలేరు. 30 లక్షల మంది నిరుద్యోగ యువత భవిష్యత్ కోసం శాంతి యుతంగా కార్యక్రమం చేపడితే నోటీసులు ఇచ్చి, నిబంధనలు పెట్టి అరెస్టులు చేసారు. ఈ నిబంధనలు జనసేనకు మాత్రమే వర్తింప చేస్తారా? అధికార పార్టీ వేలమందితో చేసే కార్యక్రమాలకు, సన్మానాలకు ఊరేగింపులకు ఈ నిబంధనలు, నిర్బంధాలు ఎందుకు వర్తించడం లేదు? అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఒంటెద్దు పోకడలకు పోకుండా ఉత్తుత్తి జాబ్ కేలండర్ను ఆపి, నిరుద్యోగులకు నిజమైన జాబ్ క్యాలండర్ విడుదల చేసి వారి నిండు జీవితాలలో వెలుగును నింపాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. ఇలాంటి ఆపుదల మునుముందు చేపడితే జనసేన పార్టీ మరింత విజృంభించి, బయపడక నిరుద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తోందని తెలియజేసారు. ఉద్యోగాలు ఇవ్వాలంటే ముందు ఉన్న ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు ఇవ్వాలి, జీతాలివ్వాలంటే ఖజానాలో డబ్బులు ఉండాలి. డబ్బులు ఉండాలంటే పరిశ్రమలు రావాలి. పరిశ్రమలు రావాలంటే పరిపాలన సాగాలి. పరిపాలన రావాలంటే పవన్ కళ్యాణ్ రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లోకనాధం నాయుడు, ఆరు మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సమన్వయ కర్తలు, నాయకులు, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరు సరికాదు

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు, (జనస్వరం) : నెల్లూరు సిటీ జనసేన పార్టీ కార్యాలయంలో తను లేని సమయంలో తనను అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీస్ వారు కార్యాలయంలోకి చొరబడ్డ తీరుని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మా నాన్న పోలీస్ కానిస్టేబుల్ గా పని చేసారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాన్న కూడా పోలీస్ కానిస్టేబుల్ గా పని చేసారు. మాకు పోలీసులంటే ఎనలేని గౌరవం ఉంది. కానీ ఇలాంటి కొంతమంది పోలీసులు అధికార పార్టీ మెప్పు కోసం అత్యు త్సాహంతో అవివేకంగా ప్రవర్తించే తీరు వలన పోలీస్ డిపార్ట్మెంట్‌కి ప్రజల్లో ఉండే ప్రతిష్ట మసకబారే అవకాశం ఉంది. నేను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని. ఒక్క ఫోన్ కాల్ దూరంలో ప్రజలకు, పోలీసులకు అందుబాటులో ఉండే నాపై ఇలాంటి చర్య లకు పోలీసులు పాల్పడాల్సిన అవసరం లేదు. అన్ని రోజులు ఒకేలా ఉండవని గుర్తు పెట్టుకోండి. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన రోజున ఇలా ఒక సొంత అజెండాతో పని చేసే పోలీసులు ఖచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని" ఆయన తెలియజేశారు.

## ఇది రైతుల విజయం

### తణుకు నియోజకవర్గ ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావు



తణుకు, (జనస్వరం) : జులై 9వ తారీఖున అర్జునుడిపాలెంలో ధాన్యం డబ్బులు అందజేయాలని అడిగిన రైతును దూషించినప్పుడు మొదలైన పోరాటం అలుపెరగకుండా చేయడంతో రైతులకు డబ్బులు వారి ఎకౌంట్కు పడ్డాయని తెలియడంతో తణుకు నియోజకవర్గ ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరావు చాలా సంతోషపడుతున్నట్లు తెలిపారు. అన్నిటికన్నా ముందు దువ్వ గ్రామ రైతులు, వారిని ముందుండి నడిపించిన తొంట సత్య నారాయణ (భారతీయ కిసాన్ సంఘ్ కారిణి కారక నిర్వాహకులు) ఆనందానికి అంతే లేదన్నారు. రైతు విజయం చూసి నిజమైన సంతృప్తిని పొందినట్లు తెలిపారు. తాను హౌస్ అరెస్టులో ఉండటం వల్ల వారిని కలవలేకపోయినా వారందరూ నాకు ఫోన్ చేసి మీరు వస్తే ఆనందంగా దీక్ష విరమిద్దామనుకుంటున్నామన్నప్పుడు నా కంటి నుంచి నీరు అనుకోకుండా వచ్చేసింది. నిజమైన గెలుపు మనం గెలవటం కాదు బాధలో ఉన్నవాడిని గెలిపించటం అని జనసేన నాయకులు అనుకుల రమేష్ అన్నారు. ఈ పోరాటంలో తనతో నడిచిన ప్రతి ఒక్క జనసైనికులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.

## జనసైనికుడు కుటుంబానికి భారీ ఆర్థిక సాయం



కర్నూలు, (జనస్వరం) : తుగ్గలి మండలం ఆర్ఎస్ పేండేకల్లు గ్రామానికి చెందినటువంటి జనసైనికుడు అయినా ఇమాంవలి పేండేకల్లు గ్రామంలో పీర్ల చావిడికి పెయింట్ వర్క్ చేస్తుండగా అకస్మాత్తుగా హై టెన్షన్ 11 కేవీ వైర్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. చేయికి భయంకరంగా దెబ్బ తగలడంతో ఆర్ఎస్ పేండేకల్లు కర్నూల్ జీజీహెచ్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేసి డాక్టర్స్ ఎడమ చేయి మోచేతి వరకు, రెండు కాళ్ళ వేళ్ళు తొలగించారు. ఇమాంవలి (26) తనకు ఇద్దరు చిన్న పిల్లలు కూడా ఉన్నారు. పిల్లల వయస్సు 8 నెలలు ఇమాంవలి రోజు కూలీకి వెళ్తే కానీ పూట గడవదు. ఈ విషయం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు జనసేన పార్టీ తరపున రూ.6 లక్షలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు టి.సి వరుణ్, అలాగే కర్నూలు జిల్లా నాయకులు చింత సురేష్, రేఖ గౌడ్, చల్లా వరుణ్, హర్షత్, పత్తికొండ రాజశేఖర్ చేతుల మీదుగా ఇమావలి కుటుంబానికి రూ.6 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

### నిబంధనలకు విరుద్ధంగా

## సెల్ టవర్ నిర్మించవద్దు

### జనసేన నాయకులు ఆకుల రమేష్



తణుకు, (జనస్వరం) : నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల సమీపంలో సెల్ టవర్ నిర్మించవద్దని జనసేన పార్టీ లీగల్ సెల్ నాయకులు అనుకుల రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. తణుకు మండలం దువ్వ గ్రామంలో పాఠశాల సమీపంలో అక్రమంగా సెల్ టవర్ నిర్మిస్తున్నారన్నారు. దీని వల్ల, విద్యార్థులు రేడియేషన్‌కు గురై ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి నిలిపివేయాలని కోరారు. తణుకు తహసీల్దార్ పీఏన్డి ప్రసాద్, ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తికి ఫిర్యాదులతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. తొంట సత్యన్నారాయణ, పంచాయతీ మెంబర్స్ కొయ్యల విజయ్, శ్రీరాములు చిన్నికేదారి రాము తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతం "జనంలోకి జనసేన"



అనంతపురం, (జనస్వరం) : జనంలోకి జనసేన కార్యక్రమాన్ని అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గంలో జనసేన నాయ కులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమలపాడు గ్రామం లో జనసైనికులతో కలిసి ఆ గ్రామ ప్రజల అవస్థలు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న రోడ్ల పరిస్థితిని గమనించారు. వర్షాకాలం వస్తే మురుగు నీరు అంతా రోడ్లపైకి వచ్చి అస్త వ్యస్తంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన నాయకులు మాట్లా డుతూ డ్రైనేజీ వ్యవస్థను, రోడ్ల పరిస్థితిని తొందరలోనే ఎమ్మార్వో గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం ఆలోచిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఎవరికి ఏం సమస్య వచ్చినా పోరాడ టానికి అండగా ఉంటామని స్థానిక ప్రజలకు భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య

### చిట్వేలి జనసేన మండల నాయకులు మాదాసు నరసింహ



కడప, (జనస్వరం) : నిరుద్యోగ యువత కోసం జనసేన పార్టీ నాయకులు వినతి పత్రం ఇస్తామంటే అరెస్టు చేస్తారా? మోసపోయిన నిరుద్యోగులకు బాసటగా నిలిస్తే సీఎం ఎందుకు ఇబ్బంది పడుతున్నాడన్నారు. రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన వైసీపీ అధికారంలోకి వచ్చాక నయవంచనకు పాల్పడితే, నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న జనసేన నాయకులు, జన సైనికులను గృహ నిర్బంధాల్లో ఉంచడం అప్రజాస్వామికం. జనసేన నాయకులు చేపట్టిన జిల్లా ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజీల్లో జిల్లా ఉపాధి అధికారికి వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని పోలీసుల ద్వారా అడ్డుకొంటున్నారు. నిన్న రాత్రి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జనసేన నాయకులు, శ్రేణులకు పోలీసులు నోటీసులు ఇచ్చి వినతి పత్రాలు ఇచ్చేందుకు వెళ్లకూడదంటూ ఆంక్షలు విధించారు. అర్ధరాత్రి ఇళ్లకు వెళ్ళి నోటీసులు ఇచ్చి, గృహ నిర్బంధాలు చేయడం, కొన్నిచోట్ల పోలీస్ స్టేషన్లకు తరలించడం చేశారు. ప్రజాస్వామ్యంలో వినతి పత్రాలు ఇవ్వడం పౌరులకు, వారి పక్షాన నిలిచే వారికి ఉన్న హక్కు. దీన్ని అడ్డుకోవడం కచ్చితంగా నియంతృత్వ పోకడే అవుతుంది. 30 లక్షల మంది నిరుద్యోగ యువత కోసం, పాలకులు ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజీలకు వెళ్ళి వినతి పత్రాలు ఇస్తామంటే అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నాం. వైసీపీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నమ్మి మోసపోయిన నిరుద్యోగులకు జనసేన బాసటగా నిలిచి శాంతియుతంగా వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమానికి పిలుపు ఇస్తే ముఖ్యమంత్రి ఇబ్బందిపడుతున్నారు. ఆయన చేసిన వాగ్దానాన్ని గుర్తుచేసి అమలు చేయమంటే ఇబ్బంది కలుగుతోందా? వైసీపీ నాయకులు భారీ సభలు నిర్వహించి, ఊరేగింపులు చేసి, సన్మాన కార్యక్రమాలు చేసుకొంటే లేని ఇబ్బంది యువత కోసం జనసేన శాంతియుతంగా చేపడితే వచ్చిందా? జనసేన కార్యక్రమాలకు ఇచ్చే నోటీసులు, వర్తించే నిబంధనలు అధికార పార్టీ హంగామాలకు, కార్యక్రమాలకు ఎందుకు వర్తించవు? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎంతగా కట్టడి చేసి అణచాలని చూసినా జనసేన పార్టీ నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకూ అండగా నిలుస్తుందని మాదాసు నరసింహ అన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి

## జనసేన పార్టీ వీర మహిళలు

**మాచర్ల, (జనస్వరం) :** మండలంలోని నాగుల వరం పంచాయతీ బోదనంపాడు గ్రామం లో ఏడు నెలల పసిపాప సుధారాణి పై గుర్తు తెలియని వ్యక్తి అఘాయిత్యం చేయడాన్ని జనసేన పార్టీ వీర మహిళలు తీవ్రంగా ఖండి స్తున్నారు. గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు 108 వార్డులో ఉన్న సుధారాణిని పరామర్శించి, ఆమె తల్లిని వివరాలు అడగగా పాపను రాత్రివేళ గుర్తుతెలియని వ్యక్తులు అపహరించి ఆమెపై అఘాత్యము చేసినారని, ఆమె తల్లి తేలియజేసినారు. పాప శరీరంపై గాయాలను గుర్తించి 108 వార్డులో ప్రస్తుతం చికిత్స చేయుచున్నారు. ఈవిషయం తెలుసు కున్న జనసేన పార్టీ 47 డివిజన్ , 16 వ డివిజన్ కార్పొరేటర్లు, వీర మహిళలు పాపను పరామర్శించినారు. దోషులను వెంటనే అరెస్ట్ చేసి పాప కుటుంబాన్ని ఆదుకోవాలని జనసేన కార్పొరేటర్లు ఎర్రంశెట్టి పద్మావతి, దాసరి లక్ష్మి



దుర్గాలు డిమాండ్ చేశారు. వీర మహిళా నాయకురాలు కొల్లా పద్మావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళలపై జరుగుతున్న ఇటు వంటి సంఘటనలను రూపుమాపడానికి దిశ చట్టం తీసుకోని వచ్చినా కూడా మహిళలపై అఘాయిత్యాలు జరగటం మానడం లేదని ఆవేదన వ్యక్తం చేశారురు. జనసేన వీర మహిళలు కటకంశెట్టి విజయలక్ష్మి, జగనం మల్లేశ్వరి, ఆశ, కవిత, తదితర వీర మహిళలు తదితురులు కలిసి పాపను పరామర్శించారు.

# వైసీపీ, టీడీపీ దొందూ దొందే

## జనసేన నేత లాయర్ జయరామి రెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** సుప్రీం కోర్టు రాజధాని భూముల విషయంలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరగలేదని తీర్పు ఇచ్చిందంటే ప్రభు త్వమే క్లీన్ చిట్ ఇచ్చినట్టుగా ఉందని జనసేన నేత జయరామి రెడ్డి అన్నారు. అవగాహన రహిత్యంతో వైసిపి ప్రభుత్వం కావాలనే పసలేని కేసు పెట్టడం వల్ల ఈ కేసు కొట్టవే యబడిందని ఆయన ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దఎత్తున రాజధానిలో కుంభకోణం చేశారని ఆరోపిస్తు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధానికి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లిలో అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ప్రస్తావించారన్నారు. వీటన్నింటిని గమనిస్తే టీడీపీ, వైసీపీ 60–410 శాతం వాటాతో నాటకాలు ఆడుతున్నారన్న అనుమానాలు కలు గుతున్నాయన్నారు. అధికార పక్షం, ప్రతిపక్షం ఏకమై దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నాయన్నారు. రాజధాని విషయంలో అనుమానం కలుగుతోందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి త్వరలోనే ఈ రెండు పార్టీలను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని జనసేన నేత లాయర్ జయరామిరెడ్డి అన్నారు.

# చిన్నారుల వైద్యఖర్చులకు ఒంగోలు జనసేన నాయకుల ఆర్థిక సహాయం



**ఒంగోలు, (జనస్వరం) :** గద్దలగుంటకు చెందిన దండే వినయ్ కుమార్ కుమారులైన లాసీతా, మోక్షిత్లు చిన్నతనం నుండే జన్యుపరమైన స్పైనల్ మస్క్యులర్ ఎంట్రోఫీ వ్యాధితో బాధపడుతున్నారు. కాళ్ళనుండి నడుము వరకు చచ్చుబడి నడవలేని స్థితిలో ఉన్న ఆ చిన్నారులకు వైద్య ఖర్చు కోట్లల్లో అవుతుందన్న వార్త కథనాలకు స్పందించిన జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్. రియాజ్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చులు కోసం 30 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ ఒంగోలులో ఇద్దరు పిల్లలు ఆరోగ్య సమస్య మీద బాధ పడుతున్నారని తెలుసుకుని, పిల్లలకు వైద్య ఖర్చులకు కొంత చేయూత అందించడం జరిగిందని తెలిపారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ చిన్నారుల సమస్యను తీసుకువెళ్ళి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. భారతదేశ వ్యాప్తంగా ఇలా ంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వారు 450 మంది ఉన్నారు. ఈ ఇంజెక్షన్ భారతదేశంలో కూడ లేదు. ఇతర దేశం అమెరికా నుంచి తీసుకొని రావాలి. ఇలాంటి సమస్యలు ఉన్న పిల్లలకు వైద్య ఖర్చులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయింపు ఇచ్చి పిల్లల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో షేక్ రియాజ్‌తో పాటు బెల్లంకొండ సాయి బాబా, చిట్టెం ప్రసాద్, అడుసుమల్లి వెంకట్రావు, చీకటి వంశీదీపక్, కొల్లా మధు, రమేష్, కళ్యాణ్ ముత్యాల, మనోజ్, జొన్న వెంకట్ మరియు జనసైని కులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెను అక్రమంగా తొలగించడం హేయమైన చర్య



**విజయనగరం, (జనస్వరం) :** పార్వతీపురం నియోజకవర్గం, బలిజి పేట మండలం, గలావల్లి గ్రామానికి చెందిన బోని సత్తెమ్మ అనే ఓ పేదింటి మహిళ 15 యేళ్ళు గా నివసిస్తున్న తన గుడిసెను స్థానిక వైసీపీ నాయకులు, అధికారులతో కలసి ఈ స్థలం ప్రభుత్వానిది అని కారణం చూపి, అతి దారుణంగా కూల్చేసి తనని తన కూతుర్ని, ఇద్దరు మనవరాల్లను కూడా రోడ్డున పడేసారు. ఇదేం దౌర్జన్యం అని బోని సత్తెమ్మ నిలదీస్తే, స్థానిక వైసిపి నాయకులు తను పెంచుకుం టున్న గొర్రెలను దారుణంగా చంపేసి, చేతికొచ్చిన తన వరి పంటకు నిప్పంటించి తగలబెట్టేసి తనపై భౌతిక దాడులకు కూడా పాల్పడ్డారని పేర్కొంది. బోని సత్తెమ్మకి మద్దతుగా జనసేన పార్టీ నాయకులు బాబు పాలూరు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్‌కి బోనె సత్తెమ్మని తీసుకెళ్లి ఆర్ఐతో మాట్లాడి, బోని సత్తెమ్మకు తగిన న్యాయం చేసి తన ఇంటి స్థలాన్ని తనకి తిరిగి ఇప్పించేలా చర్యలు చేపట్టాలని, లేనియెడల జనసేన తర పున దీనిపై పెద్దఎత్తున పోరాటం తప్పదని తెలియజేసారు. ఈ కార్య క్రమంలో బాబు పాలూరుతో పాటుగా రైతు సంఘాల రాష్ట్ర నాయ కులు వాసిరెడ్డి లక్షుం నాయుడు, సీపీఎం నాయకులు మన్మధరావు, జనసేననాయకులు బంకురు పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**బాపట్ల, (జనస్వరం) :** గత వారం మంగళగిరి లో జరిగిన జనసేన పార్టీ రాష్ట్ర సమావేశంలో గుంటూరు జిల్లా నూతన అధ్యక్షులుగా గాదె వెంకటేశ్వరరావును పార్టీ అధినేత పవన కల్యాణ్ నియమించిన విషయం అందరికీ విదితమే. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా, జనసేన శ్రేణులను ఉత్తేజపరుస్తూ నిర్వహిస్తున్న జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం బాపట్ల నియో జకవర్గంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ క్రియాశీలక నాయకురాలు గుంటుపల్లి తులసీ కుమారి ఆధ్వర్యంలో ప్రవాస జనసేన నాయకులు కృష్ణ ఇక్కుర్తి సహ కారంతో జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన శ్రేణులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుని గజమాల తో సత్కరించారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసైనికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా, కార్యకర్తలు




ఎవరు అధైర్యపడవద్దంటూ జనసైనికులకు భరోసానిస్తూ భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి అందరూ ఏకతాటిపైకి వచ్చి కృషిచేయా లని కార్యకర్తలకు నిర్దేశించారు. జనసేన నాయకు రాలు తులసీ కుమారి మాట్లాడుతూ గుంటూరు జిల్లా అధ్యక్షులుగా గాదె వెంకటే శ్వర్లుకి ఇవ్వ డం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఆయన ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా =లో జనసేన మరింత బలపడేలా కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని హాజరై జయప్రదం చేసిన ప్రతి ఒక్క జనసైనికులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కరోనాతో మరణించిన జనసైనికుడు కుటుంబానికి ఆర్థిక సాయం



**విశాఖపట్నం, (జనస్వరం) :** పర వాడ మం డలం, వాడచీపురుపల్లి గ్రామ పంచాయతీ విస్సన్న పేట గ్రామానికి చెందిన జనసైనికుడు కుంద్రపు నాయుడు బాబు ఇటీవల కరోనాతో మృతి చెందాడు. ఆయన ఇద్దరి ఆడ బిడ్డలకు పెందుర్తి నియోజక వర్గం పార్టీ తరుపున 30 వేల రూపాయలను చెక్కు రూపంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకర్, జనసేనపార్టీ నాయకులు వన్నెం రెడ్డి సతీష్, పెందుర్తి నియోజకవర్గం నాయకులు మోటూరు సన్యాసి నాయుడు, సర్వసిద్ది సన్యాసి రాజు, అర్జిల్లి అప్పలరాజు, శ్రీకాంత్ వబ్బిన, పిల్లా శివ కృష్ణ, పోలవరపు మరినయ్య, బొంది దుర్గారావు, సమ్మంగీ అప్పారావు, బలిరెడ్డి సతీష్, కింజారపు లోకేశ్వరావు, చింతకాయల ముత్యాలు, సన్నీ, మధు జన సైనికులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఉపాధ్యాయ సంఘాల సమైక్య ధర్నాకు జనసేన మద్దతు




**టెక్కలి, (జనస్వరం) :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉపాధ్యాయ సంఘాల సమైక్య (ఎఫ్ఏపీటీఓ) తాలూకా కేంద్రాల్లో చేస్తున్న ధర్నాలో భాగంగా టెక్కలి అంబేత్కర్ జంక్షన్ లో జరుగుతున్న ఎఫ్ఏపీటీఓ ధర్నాకు జనసేన పార్టీ మద్దతుగా నిలిచింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు కాకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకించారు. వారం రోజుల్లో రద్దు చేస్తామన్న సీపీఎస్ విధానాన్ని రెండు సంవత్సరాలు గడుస్తున్నా అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక 6 డీఏలు బకాయి పడిన ప్రభుత్వం ఇంతవరకూ ఒక్క డీఏ కూడా అమలు చేయలేని పరిస్థితి. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి అమలు చేయాల్సిన పీఆర్‌సీ గురించి ప్రభుత్వం కనీసం ప్రస్తావన చేయడం లేదు. ఇవి కాక సర్వీసు పరమైన ఇంకా అనేకము పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వీటన్నింటిని తక్షణం పరిష్కరించాలని ఎఫ్ఏపీటీఓ తరుపున జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏపీటీఓ నాయకులతో పాటు జనసేన టెక్కలి నాయకులు కురాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్, పసుపురెడ్డి సోమేశ్, హనుమంతు దిలీప్, కొమ్ము అరుణ్, చల్లా అభి, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

## చెరుకు రైతుల పోరాటానికి జనసేన పార్టీ మద్దతు

**చిత్తూరు, (జనస్వరం) :** చెరుకు రైతుల బకాయిలు చెల్లించాలని గత 3 సంవత్సరాలుగా పోరాడుతున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, శ్రీకాళహస్తికి సమీపంలో వున్న సుగర్ ఫ్యాక్టరీ సుడలగుంట సుగర్స్ లిమిటెడ్ బీఎన్ కండ్రిగ యాజమాన్యం నుండి 2000 మంది రైతులకు చెల్లించాల్సిన బకాయిలు దాదాపు 56 కోట్లు రూపాయిలు రైతుల బకాయిలు చెల్లించకుండ యాజమాన్యం జయరామ్ చౌదరి ప్రభుత్వ పెద్దల అండదండలతో రైతులను మోసం చేస్తున్నారని, 3 జిల్లాల రైతులు రేణిగుంట చెక్ పోస్ట్ వద్ద నిరసన తెలియజేయడానికి జనసేన పార్టీ ఇంఛార్జ్ వినుత కోటా మద్దతు తెలిపి వారితో పాటు నిరసనలో పాల్గొన్నారు. నిరసన తెలియజేస్తున్న రైతులను పోలీస్‌లు అరెస్ట్ చేసి రేణిగుంట పోలీస్ స్టేషన్‌కి తీసుకుని వెళ్లడాన్ని ఖండిస్తూ రైతులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని వారికి బరోసా ఇచ్చింది. పోలీస్ అధికారులు వారం రోజుల్లో యాజమాన్యంపై చర్యలు తీసుకుని రైతుల బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ స్పందించి రైతులకు న్యాయం చేయాలని వినుత కోటా డిమాండ్ చేశారు. వారం రోజుల్లో రైతులకు న్యాయం జరగని పక్షాన జనసేన పార్టీ 3 జిల్లాల నాయకులు కార్యకర్తలతో కలిసి పోరాటం తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా రైతులకు బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయ కులు రాజా రెడ్డి, మునికుమార్, త్యాగరాజు, జ్యోతి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు పెట్టాలి

### సర్వేపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు

**పొదలకూరు, (జనస్వరం) :** మండలంలో మండల తహసిల్దార్ కార్యాలయంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బొబ్బేపల్లి సురేష్ బాబు కొందరు మండలం నాయకులతో కలిసి మండలంలో ఏర్పాటు చేయబోయే మినీ స్టేడియానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు ఖరారు చేయాలని మండల కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సర్వేపల్లి గ్రామంలో రాధాకృష్ణ పూర్వీకులు సర్వేపల్లి నివాసులు కావడం అదే విధంగా ఉత్తమ ఉపాధ్యాయుడుగా, మొట్టమొదటి రాష్ట్రపతిగా సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి అదేవిధంగా సర్వేపల్లి పేరు వారి ఇంటిపేరు కావడం మాకు చాలా ఆనందంగా ఉంది. అదే విధంగా ప్రభుత్వాన్ని మేము కోరేది ఒకటే కొన్ని వేల మంది క్రీడాకారులను తయారుచేసే మినీ స్టేడియానికి రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చే పథకాలు ప్రజల సొమ్ముతో కుటుంబ సభ్యులు పేర్లు రాసుకుంటున్నారు. ఇది ఎంతవరకు న్యాయం సొమ్మొకడిది సోకు ఒకడిది అనే విధంగా ఉన్నాయి. అయితే జనసేన పార్టీ ఒకటే అడుగుతుంది ఏదైనా పథకాలను ప్రవేశ పెట్టేటప్పుడు స్వతంత్ర సమర



యోధులు పేర్లు పెడితే ఎంతో బాగుంటుందని మేము ఎన్నో సార్లు తెలియజేసినట్లు తెలిపారు. ఏది ఏమైనా ప్రజలలో మార్పు వస్తే కానీ ఎది కొనసాగే పరిస్థితులు లేవు. స్టేడియానికి మాత్రం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు ఖరారు చేయాలని, లేని పక్షంలో నిరసన దీక్ష చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు దర్శి శివ, వంశి, సాయి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ధర్నాకు అండగా "జనసేన"



**తిరుపతి, (జనస్వరం) :** తిరుపతి ప్రభుత్వ రూయా ఆసుపత్రి నందు పని చేస్తున్న దాదాపు 120 మంది పారిశుద్ధ్య కార్మికులను చెప్పాపెట్ట కుండా, ఉన్నపళంగా విధుల నుంచి తొలగిం చారు. దాదాపు తొమ్మిది నెలలుగా కార్మికులకు జీతభత్యాలు చెల్లించ కుండా పని చేయించుకొని, ఇవాళ మీ కాంట్రాక్టు ముగిసిందని విధులు నుండి తీసివేయడంతో ఆందోళనకు గురైన కార్మికులు ఆస్పత్రి ఆవరణ లో ధర్నా చేపట్టారు. కార్మికుల ధర్నాకు జనసేన పార్టీ మద్దతు తెలి పింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి రాజేష్ యాదవ్, సుభాషిని పాల్గొన్నారు.

# జనసైనికులకు పార్టీ అండగా ఉంటుంది

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం, (జనస్వరం) :** నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం నాగలుబ్బల గ్రామానికి చెందినటువంటి జనసేన పార్టీ కార్యకర్త సాకే రాజు (60) కరోనా సమయంలో గుండె పోటుతో మృతి చెందారు. అయితే కరోనా సమయంలో హాజరు కాలేని పరిస్థితి వల్ల, ఇప్పుడు వీలు చూసుకొని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీఏసీ సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డి, ముదిగుబ్బ మండలం, నాగలుబ్బల గ్రామానికి చెందినటువంటి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వయంగా వారి ఇంటికి వెళ్లి మృతి చెందిన సాకే రాజు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటామని వారికి మనో ధైర్యం చెప్పి, ఆర్థిక సహాయంగా రూ.10 వేలలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండలానికి చెందినటువంటి జనసేన పార్టీ కన్వీనర్ గుర్రం జయచంద్ర, కొడవండ్ల పల్లి నరేంద్ర, ముక్తాపురం గోపీనాయక్, రామాంజనేయులు, రాజశేఖర్, కోన శేఖర్, అలాగే నాగలుబ్బల గ్రామానికి చెందినటువంటి జనసేన పార్టీ కార్యకర్తలు హరికృష్ణ, మధు, హరి, రాజు, వినోద్, రాజశేఖర్ మరియు ధర్మవరం జనసేన పార్టీ నాయకులు చిలకం వెంకట రెడ్డి, అడ్డగిరీ శ్యామ్ కుమార్, గొట్లూరు రామాంజనేయులు, నాయుడు నాయక్, మరియు జనసేన పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు మరమ్మతులు చేయాలి

### జనసేన నాయకులు ఈమని కిషోర్

**జగ్గయ్యపేట, (జనస్వరం) :** మూడు రోజులుగా రాష్ట్రంలో అదే విధంగా జగ్గయ్యపేట పట్టణంలో కురిసినటువంటి భారీ వర్షాలకు స్థానిక బైపాస్ రోడ్ మార్గంలో వర్షపు నీరు ఆగి ఉండడంతో రోడ్ మార్గం గుంతలు గుంతలుగా మారి వాహన దారులకు ఇబ్బందిగా ఏర్పడిందని త్వరితగతిన మరమ్మతులు చేయాలని నియోజకవర్గ జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్ పత్రికా ముఖంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్నటువంటి అనేక రకాల సిమెంట్ కర్మాగారాలకు రవాణా కోసం కొన్ని వందల లారీలు ఈ బైపాస్ రోడ్ మార్గం మీదుగానే వెళ్తుంటాయని, ముత్యాల, వేదాద్రి, పులిచింతల వెళ్లే యాత్రికులు కూడా ఈ మార్గం మీదుగానే వెళ్లే సమయంలో వారు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం చెత్త పన్ను, ఇంటి పన్ను అన్ని అనేక రకాల పన్నుల రూపంలో ప్రజలపై భారం పెడుతున్నపుడు ప్రజలకు అవసరమైన ఈ రోడ్ మార్గాన్ని ఎందుకు పట్టించుకోరని నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎమ్మెల్యే,, కమిషనర్ కూడా దేని మీద శ్రద్ధ పెట్టి సంబంధిత అధికారికి తెలియచేసి త్వరితగతిన ఈ బైపాస్ రోడ్ మార్గానికి మరమ్మతులు చేపించవల్సినదిగా మా అధ్యక్షుల వారి తరుపున పట్టణ జనసేన పార్టీ తరుపున కోరుచున్నాము. లేని యడల పెద్ద ఎత్తున దేని మీద పోరాటం చేస్తాం అని తెలియచేసారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl